విశాలాంధ్ర కృష్ణా జిల్లా

పంట నష్టం పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి: వారం రోజులుగా విస్తృతంగా కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పొలాల తీరుతెన్నులను మొవ్వ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అధికారి సూరపనేని శ్యామల, మొవ్వ మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ ఆయా సచివాలయాల వ్యవసాయ సహాయకులతో కలసి వేర్వేరు ప్రాంతాల్లో వరి స్థితిగతులను పరిశీలించి నష్టాలను అంచనా వేస్తున్నారు. నాట్లు వేసిన వరి ముంపు నీటిలో మునిగి పాచిపోయి చెడిపోకుండా ఉండాలంటే 40 కిలోల యూరియాను, పాతిక కిలోల పొటాష్ కలిపి చల్లుకోవాలని, అలాగే పొలాల్లో నీరు కూడా త్వరితగతిన బయటికి పంపేందుకు చర్యలు చేపట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నష్టం అంచనాలను నిష్పాక్షికంగా చేయగలమని, దీనికి రైతులు కూడా సహకరించాలని వారి కోరారు.

మొవ్వలో ఘనంగా మహిళా వనోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో మహిళల పర్యవేక్షణలో శుక్రవారం వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ ద్వారా పంపిణీ చేయబడిన ఫలవృక్షాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో, సచివాలయాలలో, అంగన్వాడీ కేంద్రాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలు నాటారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి పాల్గొన్నారు. వీరు ఎండిఓ, తాసిల్దార్, సిడిపిఓ, ఎంఈఓ, హౌసింగ్ కార్యాలయాలలో వివిధ మొక్కలను నాటారు. సి.డి.పి.ఓ పి. భానుమతి, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి, ఈ.ఓ.పి.ఆర్.డి. వీర్ల సీతారామరాజు, ఏపిఎం. సిహెచ్ ప్రధాన రావు, ఏపీవో కే లక్ష్మీరెడ్డి, డ్వాక్రా మహిళలు, ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుపై కూలిన భారీ వృక్షం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం చినముత్తేవి వద్ద ప్రధాన (ఆర్అండ్బి) రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం భారీ వృక్షం కూలటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు 50 ఏళ్లు వయసు కలిగిన చింత చెట్టు, ఐనంపూడి డ్రైనుపై నిర్మించిన బెయిలీ బ్రిడ్జికు పెదముత్తేవి అడ్డ రోడ్డుకు మధ్య ఉన్న ఆర్అండ్బి రహదారిపై కూలింది. దీంతో రెండు మూడు గంటలు రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం ఆ చెట్టును తొలగించడంలో రాకపోకలు కొనసాగాయి.

గుడివాడలో శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ: మణిపూర్లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పాస్టర్లు వేశపోగు విజయబాబు, జడ జాన్రాజు, ధనరాజు, బలసాని కొండయ్య, కంచర్ల సునీల్, ఎం.కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుడ్మెన్పేటలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అన్ని దళిత సంఘలు, అన్ని క్రైస్తవ సంఘలు, మానవత వాదులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. టీడీపీ నేతలు గుత్తా చంటి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర-గుడివాడ: జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన రావడం వల్ల, ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే 16 రకాలర ప్రభుత్వం సర్టిఫికెట్లు సత్వరమే అందడం ప్రభుత్వం గొప్పతానికి నిదర్శనగా నిలుసుందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు అన్నారు. శుక్రవారం స్థానిక 16వార్డులోని నూగలాపు కంప్లెక్సు వద్ద వార్డులోని లబ్ధిదారులకు వార్డు మాజీ కౌన్సిలర్ మదాసు వెంకటలక్ష్మీతో కలసి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

కోచ్కు పవర్ లిఫ్టింగ్లో సిల్వర్ మెడల్

విశాలాంధ్ర-గుడివాడ: ఇటీవల విజయనగరంలో జరిగిన అల్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటిలలో స్టేడియం కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు పాల్గొని వెండి పతకం సాధించడం అభినందనీయమాని ఎన్టీఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 105 కేజీల శరీర బరువు విభాగంలో 405 కేజీల బరువు నెత్తి కోచ్ వెంకటేశ్వరరావును అభినందించారు. సభ్యులు బోగ్గవరపు తిరుపతయ్య, కిలారపు రంగబాబు, దొప్పలపూడి రవికుమార్, నెరుసు శేషగిరిరావు, వల్లభనేని లక్ష్మీకృష్ణప్రసాద్, చింతా రఘుబాబు, మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ జనసేననేతల నిరసన

విశాలాంధ్ర-గుడివాడ: జగనన్న కాలనీలో పర్యటించిన జనసేన నేతలు, మోకాళ్ళ లోతు నీళ్లలో దిగి నిరసన తెలిపారు. శుక్రవారం స్థానిక జగనన్న కాలనీలో ఉన్న పరిస్థితిని జనసేన నాయకులు పాలంకి సారథి అధ్వర్యంలో పర్యటించి ఆ ప్రాంతంలో ఉన్న నీటిలోకి దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే లబ్దిదారులు కష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలనీ మెరక పనులు చేపట్టిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని బినామీలు ప్రభుత్వం నుండి పూర్తి డబ్బు చేసి తీసుకొని, సగం మేరక పనులు చేపట్టడం వలన నేడు కాలనీ ముంపునకు గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కరీం, మురళి తదితరులు పాల్గొన్నారు.

305 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లిలో శుక్రవారం వాహన తనిఖీల్లో భాగంగా ఆత్కూరు పోలీసులు అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఓ ట్రక్ ఆలోటో బ్రిక్స్ రూపంలో గంజాయి తరలించదాన్ని గమనించారు. పోలీసుల సమాచారం మేరకు ఈ గంజాయి అల్లూరు సీతారామరాజు జిల్లా, చింతపల్లి పరిసర ప్రాంతాల నుంచి చిత్తూరు జిల్లా పుంగనూరు తరలిస్తున్న పోలీసులు తెలిపారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఎడతెరిపిలేని వర్షం కారణంగా మచిలీపట్నం, పెడన నియోజకవర్గంలోని ముంపునకు గురైన పొలాల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, యర్రంశెట్టి ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రాంతాల్లో వరిచేలు, వేరుశనగ, కూరగాయల తోటలు నీట మునిగిపోయాయన్నారు. పెడన పోలవరం రాయవరం గ్రామాల్లోని చేనేత మగ్గాల్లోకి నీరు చేరిందని చెప్పారు. మల్లవోలు ఛానల్ కింద చర్లంక, ఎండకుదురు, రామన్నపేట, ఆకుమర్లకు, గొల్లపాలెం, సుల్తానగరం, గుండు పాలెం, బందరు మండలంలోని తవిసిపూడి, తాళ్లపాలెం సిరివెళ్లపాలెం, గోపు వానిపాలెం, తదితర తీర ప్రాంతాలలో పంటలు నీటా తేలియాడుతున్నాయని, గుడ్లవల్లేరు నుంచి పెడన వరకు వరి చేలు నదులను తలపిస్తున్నాయని, పంట పొలాల్లో నీరు ప్రవహిస్తోందని పేర్కొన్నారు. గంద్రం, కప్పలదొడ్డి, గొల్లపాలెం, పెనుమల్లి, చోడవరం, వడ్లమన్నాడు, నడుపూరు, ఉలవలపూడి, కొంకే పూడి ప్రాంతాల్లోనూ పంటలు మునిగిపోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న పాలనలో ఏపీ వైద్యారోగ్యానికి స్వర్ణయగం

విశాలాంధ్ర-మచిలీపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చొరవతో రూ.8,500 కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు అయ్యాయని, ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య రంగానికి ఇది స్వర్ణయుగమని వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ పీ రాజాబాబు, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు కాలేజీలను ప్రయారిటీ కాలేజీలుగా గుర్తించామని ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్స్ ప్రారంభం కానున్నాయిని, అలాగే విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ ఇన్స్పెక్షన్స్ కూడా పూర్తయ్యాయని ఆమె తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దారన్నారు. ఇప్పటికే మూడు కాలేజీలకు జాతీయ వైద్య విధాన మండలి అనుమతులు వచ్చాయన్నారు. ఈ ఏడాది 750 ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్రానికి వస్తాయని మంత్రి వివరించారు. తొలుత ఆమె మచిలీపట్నం వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ వింగ్, డిజిటల్ పోడియంను పరిశీలించారు. తర్వాత లెక్చరల్ గ్యాలరీ రూముకు వెళ్లి వీడియో కాన్ఫరెన్స్లో బిగ్ స్క్రీన్ పై మాట్లాడారు. రాజమండ్రి, నంద్యాల విజయనగరం తదితర మెడికల్ కళాశాల వైద్య అధ్యాపక బృందంతో మంత్రి విడదల రజని పలు వైద్య విషయాలపై ప్రశ్నించారు. తరువాత మెడికల్ కళాశాల ప్రాంగణంలోని ఉమెన్స్ హాస్టల్కు వెళ్లి విద్యార్థునులకు కేటాయించిన గదులను, భోజనశాలను, టాయిలెట్లను పరిశీలించారు. ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు అడ్డం వచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాల నిర్మాణానికి విశేష కృషి చేశారని తెలిపారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

విశాలాంధ్ర-బంటుమిల్లి: ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వము శ్రీకారం చుట్టిందని మండల అభివృద్ధి అధికారి స్వర్ణభారతి, తహశీల్దార్ ఎం సత్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లంపూడి,పెందురు గ్రామ సచివాలయలలో శుక్రవారం జగనన్న సురక్ష ఆఖరి రోజు కార్యక్రమాలను వారు సమీక్షించారు. వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు, మండల సచివాలయాల కన్వీనర్ కొప్పర్తి సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ కట్ట రామసాయి, గ్రామ కార్యదర్శి బాలాజీ, గ్రామల ప్రముఖులు చిటికినేని మాణిక్యం, ప్రత్తి గాంధి, ప్రత్తి సుందరయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మొక్కలు నాటి పెంచాలని జిల్లా కలెక్టర్ పీ రాజాబాబు సతీమణి సుజాత పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల సతీమణుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. దీన్లో భాగంగా నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సతీమణి సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మహిళా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి ముడా విసి రాజ్యలక్ష్మి, డిఎస్ఓ పార్వతి, డీఈవో తెహరా సుల్తానా, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి, డి ఎస్ డి ఓ ఝాన్సీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్రలీల, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, డిఆర్డిఎ పిఎస్ ఆర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిటిసి సీతాపతి అటవీ అధికారులు సుజాత, అరుణకుమారి, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు బ్రహ్మకుమారీలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

650 మొక్కలు నాటిన మహిళా ఉద్యోగులు

విశాలాంధ్ర-పెదపారుపూడి: కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశాల మేరకు మహిళా ఉద్యోగులు మండలంలో 650 మొక్కలను నాటినట్లు ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణను పరిరక్షించాలని అందుకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పెంచి పెద్దది చేసే బాధ్యత కూడా తీసుకోవాలని ఎంపీడీవో అన్నారు. మండలంలో 19 పంచాయతీ, 9 సచివాలయాల పరిధిలో 650 మొక్కలను నాటినట్లు ఎంపీడీవో వివరించారు.

ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దారుణం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం, అధికారులు వైఫల్యం కారణంగా డ్రెయిన్లను పట్టించుకోకపోవడంతో నేడు వేలాది ఎకరాల ముంపునకు గురై రైతులు నానాఅవస్థలు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పట్టించుకోకపోవడం దుర్మార్గమని పామర్రు టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార రాజా విమర్శించారు. శుక్రవారం శ్రీరంగంపురం వద్ద ముంపు గురైన పోలాలను పరిశీలించి డ్రెయిన్లో తూటు కాడ గుర్రపు డెక్క తొలగించుటకు ఉచితంగా జేసీబీని ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు మైనేని నరేంద్ర నాదెళ్ళ సుబ్రహ్మణ్యం కందిమళ్ళ సుబ్రహ్మణ్యం యం.అంకినీడు గోల్డ్ మేన్ ఇ.వెంకట నారాయణ తోడేటి బోస్ అశ్విని కుమార్ బి. లక్ష్మీనారాయణ ఎ. గోపాలకృష్ణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్యాలెస్ను వీడి సీఎం బయటకు రావాలి

విశాలాంధ్ర-చల్లపల్లి: విపత్తుల సమయాల్లో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు తాడేపల్లి ప్యాలెస్ ను వీడి ముఖ్యమంత్రి బయటకు రావాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సూచించారు. సమస్యలు పక్కదారి పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. చల్లపల్లి మండలం పాతమాజేరులో ముంపుబారిన పంటపొలాలను శుక్రవారం ఉదయం రైతులతో కలిసి బుద్ధప్రసాద్ పరిశీలించారు. జలాశయాలను తలపించేలా ఉన్న పొలాలను, దెబ్బతిన్న వరినారును, వెదవేసిన వరిపైరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. గతంలో మంత్రులు సమస్యలు చూసి పరిష్కారానికి కృషిచేసేవారనీ, కానీ నేడు మంత్రులు వస్తే ప్రతిపక్షాలను దూషించటం మినహా మరేం చేయట్లేదన్నారు. దయనీయమైన, దారుణస్థితిలో రైతులు ఉన్నారనీ, ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థను బాగుచేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని బుద్ధప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రోగులపై శ్రద్ధ కనబరచినప్పడే వృత్తిలో సంతృప్తి

విశాలాంధ్ర- మచిలీపట్నం: వైద్య వృత్తిలో సీనియార్టీ పెరగడం ఘనత కాదని, ఆరోగ్యం బాగు చేసుకునేందుకు వచ్చిన పేద మధ్యతరగతి రోగుల పట్ల శ్రద్ధ కనబరిచినప్పుడే వృత్తిలో ఎనలేని సంతృప్తి ఉంటుందని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు నిర్వచించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకపై ఎం.టి. కృష్ణబాబు సమీక్ష జరిపారు. ఆస్పత్రిలో సిటీ స్కాన్, డార్క్ రూమ్, కౌన్సిల్ రూమ్, గైనకాలజీ విభాగం, మైక్రోబయాలజీ రూమ్ వివిధ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన కృష్ణబాబు డాక్టర్ల హాజరు, బయోమెట్రిక్ పనితీరు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలపై అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం జీజీహెచ్లో డాక్టర్ల హాజరు తక్కువ ఉండటం, డ్యూటీ ముగిసే సమయానికన్నా ముందే వెళ్లిపోవడం, పారిశుధ్య కార్మికుల హాజరు తక్కువ ఉండటం, హాస్పిటల్ ఏడీ, ఏఓ పనితీరుపై ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎంతమందికి మెమోలు ఇచ్చారో చెప్పాలన్నారు. వచ్చే ఆగస్టు నెల నుంచి పనితీరు మార్చుకోకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్లు, సిబ్బందిని ఆయన హెచ్చరించారు. 500 రకాల మెడిసిన్స్లో 450 రకాలు ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా కాపాడుతున్నాయని, మందుల కొరత సాకుగా చూపి చికిత్సల్లో జాప్యం చేయరాదన్నారు. ఆసుపత్రికి ఏది అవసరమో ఇండెంట్ ఇవ్వమని తాను ప్రతిసారి అడుగుతున్నా అత్యధిక శాతం మంది వైద్యులు స్పందించడం లేదన్నారు. మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), మచిలీపట్నం జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఎస్ రమేష్, డీఎంఈ డాక్టర్ డీఎస్వీఎల్ నరసింహారావు, మచిలీపట్నం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి పాల్గొన్నారు.

కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి: విజయవాడలో జరిగే కర్షక-కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలంటూ శుక్రవారం స్థానిక కామ్రేడ్ గుండాబత్తుల ఆంజనేయుల స్మారకభావనములో కృష్ణాజిల్లా రైతుసంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు వాల్పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రైతులకు, శ్రామికులకు, ప్రజలకు వ్యతిరేకంగా జరిగే కేంద్రప్రభుత్వ దుష్పరిపాలన నుండి కాపాడవలని కోరుతూ ఈనెల 30న విజయవాడలో జరిగే సదస్సుకు రైతులందరూ కదలిరావాలన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, సమ్మెట నాంచారయ్య, కొల్లా విశ్వనాధం, రైతు నాయకులు కూనసాని చిన్న, రైతులు వీరంకి సుబ్రహ్మణ్యం, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతులు పాల్గొన్నారు.

డివైడర్ ప్రాంతాన్ని పరిశీలించిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): ఆంజనేయ వాగు వద్ద డివైడర్ నిర్మాణ పనులను సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు పరిశీలించారు. డివైడర్ మధ్యలో ఖాళీ వదలడం ద్వారా పాదచారులు అటువైపు నుంచి ఇటువైపు వచ్చి, బస్సు ఎక్కే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. దీంతో అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్ మధ్యలో నాలుగడుగుల ఖాళీ వదిలారు.

రేపు మెగా జాబ్మేళా

విశాలాంధ్ర-కంచికచర్ల: పొన్నం వెంకట్రావు జ్ఞాపకార్థం గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, రావెళ్ల గ్రామంలో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు గొట్టుముక్కల టీడీపీ నేత చాగంటి రామయ్య తెలిపారు. ఈ జాబ్మేళాలో ఎంబీఏ, బీటెక్, డిగ్రీ చదివిన వారికి ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి నెలకు రూ.19వేల స్కాలర్షిప్తో సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చి కోర్సులు నేర్పి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

30న సంగీత పోటీ విజేతల ప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి రాష్ట్రస్థాయిలో ఇటీవల నిర్వహించిన సంగీత పోటీలలో విజేతలచే ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సంగీత కచేరీలు ఉంటాయని సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు తెలిపారు. స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రం సౌజన్యంతో శ్రీ శివరామకృష్ణ క్షేత్ర ప్రాంగణంలోని కళావేదికపై గాత్రం,వీణ, వయోలిన్, మృదంగం పోటీలలో విజేతలు వారి కృషిని కనబరుస్తూ సంగీత ప్రదర్శనలిస్తారని తెలిపారు. ప్రదర్శనల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు.

వన మహోత్సవం

విశాలాంధ్ర-విజయవాడరూరల్: 62వ డివిజన్ ఎల్బిఎస్ నగర్లో వన మహోత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని స్థానిక కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మితో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. కో-ఆప్షన్ సభ్యులు నందేపు జగదీష్,డివిజన్ కో-ఆర్డినేటర్ కుదిరెళ్ల వీరబాబు, వైసీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

విశాలాంధ్ర-ఘంటసాల: మానవ మనుగడకు చెట్లే జీవనాధారం అని మండల పరిషత్ అధ్యక్షురాలు వేము రజిని కుమారి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘంటసాల మండల పరిషత్ కార్యాలయం, మండల తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఎంపీపీ వేమూరి రజిని కుమారిఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం మొక్కలు నాటారు. ఎంపీడీవో కె.వెంకట సుబ్బారావు, తహసీల్దార్ బి.రామానాయక్, మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు ఝాన్సీ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ముంపు పొలాల రక్షణ చర్యలపై అవగాహన

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాలు ముంపునకు గురైన నేపథ్యంలో వాటి రక్షణకు తీసుకోవాల్సి చర్యలను డీఆర్సీ ఏడీ ఎ.శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం అగినపర్రు రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ డిస్టిక్ రిసోర్స్ సెంటర్ వారిచే రైతులకు పొలం బడి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎ.ఓ.గణేష్ రెడ్డి పలువురు రైతులు వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి: అమర్నాథ్ గౌడ్ను పైశాచికంగా అతి కిరాతకంగాహత్య చేసిన ఘటనలో ప్రభుత్వం న్యాయం జరపకపోవడంతో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలియపరిచారు. మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్ ఆ పార్టీ నాయకులు, తాతా నారాయణ రావు, వెంపటి గోపాలకృష్ణ, తాతినేని పూర్ణచంద్రరావు, మోటుపల్లి బసవయ్య, యార్లగడ్డ శ్రీనివాస్ రావు, తాతా సత్యనారాయణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మంటాడలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. అర్హులైన వారందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాలని 11 సేవాపత్రాలు ఉచితంగా అందజేసే ఘనత సీఎంకే దక్కిందని ఎమ్మెల్యే అన్నారు. సర్పంచ్ నందమూడి వీరమ్మ వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య యంపిటిసి శ్రీలక్ష్మి కె.రాంబాబు కొడిబోయిన కోటేశ్వరరావు దారాల రమాదేవి ఇ.ఓ.స్వామి యంపిడిఓ సుధాప్రవీణ్ పాల్గొన్నారు.

వరి పొలాల ముంపునకు ప్రభుత్వమే కారణం

విశాలాంధ్ర-మచిలీపట్నం: బందరు మండలంలోని అనేక గ్రామాల్లో మునకకు గురైన వరి పొలాలను కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో రైతులు మొదట వెద పద్ధతిలో సాగు చేశారని, మునపటిసారి కురిసిన వానలకు వెద జల్లి పద్ధతిలో వేసిన పొలాలు మునకకు గురవ్వాగా, రెండోసారి రైతులు గోదావరి జిల్లాల నుంచి ఆకు కొని నాట్లు వేయగా ఈసారీ కురిసిన భారీ వర్షాలకు పొలాలు మునిగి రైతుల పరిస్థితి మూలిగే నక్కపైన తాటి కాయపడ్డ చందగా మారిందన్నారు. ఈ ముంపునకు డ్రైనేజీలో పూడికలు తీయకపోవడమే కారణమని, ఎప్పటికప్పుడు పూడికలు తీసుకుంటే నీరు మురుగు కాల్వల్లోకి వెళ్లేవన్నారు. ఈ ప్రభుత్వం హయాంలో రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు గురువుతున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వంకా కాశి, చీటికీనేటి అయ్యప్ప, బోలిశెట్టి నాని, జొన్నల లవయ్య, కమ్మగట్టి అశోక్, వంకా రమేష్, బోలిశెట్టి రంగా, కూరటి వెంకటేశ్వరరావు, ఆయన వెంట ఉన్నారు.

కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రధాని నరేంద్ర మోదీ దుష్పరిపాలన నుంచి రైతులను, శ్రామికులను కాపాడాలంటూ 30న ఉదయం పది గంటల నుంచి విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించే కర్షక.. కార్మిక రాష్ట్ర సదస్సుకు తరలి రావాలని కూచిపూడి పెదపూడి సెంటర్లో చలసాని కాంచనరావు, సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పిలుపునిచ్చారు. రైతు సంఘం నాయకులు చెరుకు శ్రీనివాసరావు, జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి నారాయణరావు, ఏఐటీయూసీ మండల నాయకుడు కొండా నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్ వాల్పోస్టర్ను ఆవిష్కరించారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి: వారం రోజుల్లోఎడతెరిపి లేకుండా భారీగా కురుసిన వర్షాల కారణంగా మొవ్వ మండలంలో నీట మునిగిన వరి పొలాలను, నీట మునిగిన నారుమడులను కౌలు రైతు సంఘ నాయకులు శుక్రవారం రైతులతో కలిసి నిడుమోలు శివారువీరాయలంక, పాలంకిపాడు, ఆవురుపూడి, చిముత్తేవి గ్రామాల్లో పరిశీలించారు. పొలాలను ముంచెత్తిన నీరు వెంటనే తగ్గకపోతే నారుమడులు కుళ్ళిపోతాయని దీనివల్ల తాము మరల నారుమడులు పోసుకుని నాట్లు వేసుకోవడానికి నెల రోజులు సమయం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడుతూ డ్రైనేజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల మేజర్, మీడియం, మైనర్ డ్రైనేజీల్లోగుర్రపు డెక్క ,తూటు కాడ మేటేసుకుపోవడంతో పొలాలను ముంచెత్తిన వర్షపు నీరు పోయే పరిస్థితి లేక డ్రైన్లు లో నీరు పారుదల లేక వేలాది ఎకరాల్లో వెదజల్లిన వరి, నాట్లు వేసిన వరి పైరు,నాట్లు వేయడం కోసం సిద్ధం చేసుకున్న నారుమళ్లు పూర్తిగా కుళ్లిపోయే స్థితికి చేరుకొన్నయన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు ఉప్పులపు వెంకటాద్రి ,కొనకళ్ల రాంబాబు, రైతులుపాల్గొన్నారు.

రైతులకు రూ.15వేలు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-గుడివాడ: అకాల వర్షానికి రైతులు వరి పోలాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు పడుతుంటే వాటిని కనీసం పట్టించుకోకుండా మాజీ మంత్రి, కొడాలి నాని సొల్లు కవుర్లు చెప్పుకంటు తిరగడం బాధకరమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడివాడ నియోజవర్గంలోని నందివాడ, రూరల్ మండలం, గుడ్లవల్లేరు మండలంలో అకాల వర్షాలకు 40వేల ఏకారాలు నీట మునిగిపోయన్నారు. జిల్లా కలెక్టర్ నేడు కాల్వల పనులు వెంటనే పూర్తిచేయాలని కోరడం చూస్తుంటే హాస్యస్పందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, నాయకులు పోలాసి ఉమా, మజ్జాడ నాగరాజు, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకార్, షయ్యద్ జబీన్, వేమూరి సుజాత, షణ్ముకం, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

లారీ యజమాని మానవత్వం

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల వలన కంచికచర్ల నందిగామ మధ్య కీసర మునేరుకు భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో జాతీయ రహదారిపై అంబారుపేట వద్ద రోడ్డుపైకి మునేరు పొంగి ప్రవహిస్తూ ఉంది. ఈ రహదారిపై రెండు రోజుల నుంచి వాహనాల రాక పోకలను రెవెన్యూ, పోలీస్ సిబ్బంది నిలిపివేశారు. దీంతో వాహనదారులకు తినటానికి ఆహారం, తాగడానికి నీరు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీన్ని గమనించిన లానీ ఓనర్ నంబూరి పెదబాబు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తన సొంత ఖర్చులతో భోజన ఏర్పాట్లు చేశారు. మానవత్వం చాటుకున్న పెదబాబును అందరూ అభినందించారు. బందారు వెంకటేశ్వరరావు, గోపిశెట్టి శివ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రకృతి పరిరక్షణదినోత్సవం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని రెడ్డిగూడెంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని రెడ్డిగూడెంలో 150 మొక్కలు, మద్దులపర్వలో 200 మొక్కలు, రంగాపురంలో 200 మొక్కలు, కుదపలో 280మొక్కలు నాటామని తెలిపారు.

చనుమోలు ఫ్లైఓవర్‌పై నల్లజెండాలతో సీపీఐ నిరసన

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నిత్యం ప్రమాదాలకు నిలయంగా ఉన్న చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పై రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోతే, స్థానికులతో కలిసి ట్రాఫిక్ స్తంభింప చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు హెచ్చరించారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మిల్క్ ప్రాజెక్టు, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టని కారణంగా నల్ల జెండాలు చేతబూని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు సివిఆర్ ఫ్లైఓవర్ పై రోడ్లు వేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ, ఏడో తారీఖున ధర్నా చేసి, అనంతరం ఆర్ అండ్ బి అధికారీ డిప్యూటీ సూపరెంట్ వెంకన్న దొరకు, స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ శ్రీ ఢిల్లీ రావుగారికి వినతి పత్రాలు సమర్పించినా, స్పందన లేని స్పందనలో ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేసి 10 రోజులైనా పనులు ప్రారంభించకపోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 437 రోడ్లకు బాగు చేసేందుకు 3,432 కోట్ల రూపాయలు నిధులు ఏమైనట్టు అని ప్రశ్నించారు. ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి, ఆచరణ గడప దాటలేదని, ఇందుకు నిదర్శనం చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పైన రోడ్ల యొక్క గుంతలు చూస్తే అందరికీ ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అన్నారు. గత కొన్ని రోజులు క్రితం భార్య భర్తలు వాహనం మీద వెళుతుంటే గోతిలో పడి వాహనం పడిపోగా భార్యకు తీవ్ర గాయాలు అయ్యాయని, అనంతరం రెండో రోజు ఉదయం వీరి కుటుంబ సభ్యులు పిల్లలతో సహా వచ్చి ఆ గోతిలో మట్టిని పూడ్చి ఉపశమనం కలిగించారని ఈ సంఘటనను ప్రభుత్వ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లామని, అలాగే భీముని వారి పేటకు చెందిన నర్రా శ్రీనివాసరావు సైకిల్ పై వెళుతూ గోతిలో పడి ప్రమాదానికి గురవటంతో తుంటి ఎముక విరిగి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోవటం జరిగిందని గుర్తుచేశారు. నిత్యం ఫ్లైఓవర్ మైలవరం, షాబాద్, జక్కంపూడి వైపుల నుండి, నున్న వైపు నుంచి వచ్చే వాహనాలతో రద్దీగా ఉండటం, రాత్రిపూట లైట్లు వెలుతురు తక్కువగా ఉండి చీకటమయంతో ఉండటం, గత నాలుగు రోజులుగా వర్షాలు పడటం వలన గోతులలో నీరు వుండి కనపడక అనేక ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ ఫ్లై ఓవర్ సమస్యపై ప్రజాప్రతినిధులు, (ఎమ్మెల్యేలు) ఆర్ అండ్ బి అధికారులు స్పందించకపోతే, ప్రజల ప్రాణాలు సంక్షేమమే మాకు ముఖ్యమన్నారు, సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సమయత్తమవుతామని, స్థానిక ప్రజలను సమీకరించి ట్రాఫిక్ ను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డి.వి రమణబాబు, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, కార్యదర్శులు, ఉప్పలపాటి శివప్రసాదరాజు, బియ్యపు కృష్ణారావు, దాసిన నారాయణరావు, బొరా రామకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు గూడేల జనార్ధన్, శీలం సోమేశ్వరరావు, కుర్ర శివకుమార్, ఆర్ మైకేల్, ఎస్వీ.రమణ, పి రాము, టి.పూర్ణయ్య, చింతాడ పార్వతి, ఆర్. శ్రీనివాసు, దుర్గాసి రమణమ్మ, మురుగేషన్ రాము, ఆర్ అనసూయ, సింగరాజు సాంబశివరావు, బి. ఝాన్సీలక్ష్మి, రాయన గురునాథం, యువజన నాయకులు కే భార్గవ, బి శివకృష్ణ, పి రూపేష్ కుమార్, ఎ సూరిబాబు, దాసరి రంగారావు, కే పండు, టీ వెంకటేశ్వరరావు, అప్పారావు, జిరా లాజరు, రాత్ర శేఖర్, కె వెంకటేశ్వరరావు, రామస్వామి, అప్పాయమ్మ, మారుతి, గుజ్జారి అప్పారావు, తమ్మిన రాము, చిన్న, సత్యాల రాము, వీరాంజనేయులు, ఆటో రంగ కార్మికులు, యువజన, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలోనే జాతీయ రహదారి

విశాలాంధ్ర-నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద కేసరమనేరు వరద ఉధృతితో రెండో రోజైన శుక్రవారం సైతం 65వ నెంబర్ జాతీయ రహదారి జలదిగ్బంధంలో చిక్కుకొని ఉండటంతో హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించిపోయాయి ఐతవరం వద్ద రెండు వైపులా రెండు వైపులా పోలీసు యంత్రాంగం సహాయక బృందాలు అప్రమత్తమై విధులు నిర్వహిస్తున్నారు పై ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వైరా కట్టలేరులు నుండి వరద ప్రవాహం ఉధృతంగా రావడంతో కేసర వద్ద మునేరు ప్రమాదవ స్థాయిలో ప్రవహిస్తుంది. గత 17 సంవత్సరాల క్రితం ఇదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంత దారుణంగా మారాయి వరద ఉధృతి వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయి రాకపోకలు తమ్మించిపోయాయి మరోవైపు కళకళలాడే పలు రకాల పంటలు వరద నీటితో మునిగి పరిస్థితులు దారుణంగా మారాయి దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. జాతీయ రహదారిపై వరద పరిస్థితులను శుక్రవారం డిజిపి వేజెండ్ల అనిత, సి పి, డి.ఎస్.పి తదితర అధికారులు సంఘటనా స్థలం వద్ద ఉండి సిబ్బందిని అప్రమత్తం చేసి సమీక్షిస్తున్నారు.

నందిగామరూరల్: వరద ప్రాంతాన్ని శుక్రవారం విజయవాడ సిటీ క్రాంతి రానా టాటా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేపై వరద నీరు అతివేగంగా ప్రవహిస్తుందని వాహనదారులు ప్రజలు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని వరద వృద్ధి తగ్గిన తర్వాత వాహన రాకపోకలు పునరుద్ధిస్తామని అన్నారు. ఎటువంటి ప్రమాదాలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసు వ్యవస్థ గత రాత్రి నుండి రోడ్లపై నిద్రిస్తూ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సీపీ వెంట పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు సబ్ డివిజన్ ఎస్ఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

కంచల జలదిగ్బంధం

నందిగామ మండలం కంచెల గ్రామాన్ని మునేటి వరద ముంచేత్తడంతో గ్రామం జలదిగ్బంధనంలో మునిగిపోయింది. దీంతో ప్రజలు ప్రాణ భయంతో గగ్గోలు పెడుతున్నారు గత రెండు రోజులుగా వరద నీరు ముంచెత్తడంతో దిగు ప్రాంతంలోని కంచల గ్రామం వరద నీటిలో చిక్కుకుంది దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి అధికార యంత్రాంగం అప్రమత్తమై అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు పంట పొలాలు వరదనీటిలో మునిగి పోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు.

కూలీలను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్

నందిగామ మండలం పల్లగిరి వద్ద వరద నీటిలో చిక్కుకున్న పలువురు బాధితులను ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. గ్రామానికి చెందిన తిరుపతయ్య సుబ్బమ్మ వారి కుమారుడు తోటలో పనిచేస్తుండగా ఒక్కసారిగా వరద నీరు ముంచెత్తడంతో వారు వరదనీడిలో చెక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు వెంటనే ప్రభుత్వం ఎంత రంగానికి అప్రమత్తం చేసి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వెంటబెట్టుకొని సంఘటనా స్థలానికి వచ్చి చేరుకున్నారు బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. తమ ప్రాణాలను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కనుమూరులో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ మంద. మారేశ్వరి పిఎసిఎస్ అధ్యక్షులు చెరుకు. భాస్కర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వజ్రాల శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటేశ్వరావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ బి.ఏడుకొండలు శుక్రవారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రైల్వేస్టేషన్ 10వ నెంబర్ ప్లాట్‌ఫామ్ దక్షిణం వైపు సుమారు 35 నుండి 40సం.లు వయస్సు గల వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు.అక్కడకు వెళ్ళి పరిశీలించగా మృతుడు 5.6 అడుగులు ఎత్తుతో చామన ఛాయ రంగు కోల ముఖం కలిగి ఉన్నాడు.శరీరంపై బ్లూ కలర్ లోయర్ నైట్ ప్యాంట్ లైట్ వంకాయ రంగు గల హాఫ్‌హ్యాండ్ టీ షర్టు దానిపై తెల్లని అక్షరాలతో ఫ్లీజ్ వెయిట్ అని ఇంగ్లీష్ అక్షరాలు కలిగి ఉంది. మెడలో నల్లని పూసల దండ ప్లాస్టిక్ లాకెట్ దానిలో ఆంజనేయస్వామీ ,కుడి చెతి మీద అమ్మ, ఆంజనేయ స్వామీ పచ్చబొట్టు కలిగి ఉన్నాడు.

ఘనంగా ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: గుంటుపల్లిలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని, అంతరించిపోతున్న మొక్కలను రక్షించడమే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మండల వైసీపీ నాయకులు పాలడుగు దుర్గా ప్రసాద్, ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శి మునీశ్వరరావు, గ్రామ సర్పంచ్ కవిత, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అంబాపురం సర్పంచ్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలం అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్యకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈనెల 27వతేదీన హైదరబాద్ లోని రవీంద్ర భారతి కళా వేదికలో హోప్ థియోలాజికల్ యూనివర్శిటీ డీన్ డేవిడ్ పాల్, తెలంగాణా మాజీ మంత్రి వేణుగోపాల్ చారీ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. వారు చేసిన ప్రజా సేవా, కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు, సొంత ఖర్చుతో అంబులెన్స్ సర్వీస్, ఆరేళ్లుగా సొంత నిధులతో మంచినీటి పంపిణీ, నిరుపేదలకు వైద్య సహాయం, సొంత ఖర్చుతో ట్రాక్టర్ విక్రయాలు చేసి రైతులకు వ్యవసాయం కోసం ఉపయెగించే విధంగా, తదితర విశేష సేవాలకుగాను డాక్టరేట్ అందుకున్నారు.

కారులో వచ్చి కాజేశారు!

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కారులో వచ్చారు. ఇంట్లో వస్తువులను కాజేశారు. ఈఘటన శుక్రవారం విజయవాడ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుంటూపల్లి ఖాజీపేటకు చెందిన మాదాసు కోటేశ్వరరావు విజయవాడలోని సచివాలయంలో పనిచేస్తున్నారు. భార్య భర్తలు ఉద్యోగులు కావడంతో ఇంటికి తాళం వేసి ఉద్యోగాలకు వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగలకొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్‌లో వస్తువులు చలచదురుగా ఉన్నాయి. బీరువాలో ఉండాల్సిన రూ.50వేలు, బంగారం అభరణాలు చోరీకి గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. అపార్ట్‌మెంట్ ఉన్న సీసీ ఫుటేజీ పరిశీలించారు. గుర్తుతెలియని నలుగురు కారులో వచ్చివెళినట్లు సీసీ ఫుటేజీలో రికార్ట్ అయింది. ఈమేరకు బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాలిటెక్నిక్ కాలేజీలో అవేరా ల్యాబ్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): పాలిటెక్నిక్ విద్యను పరిశ్రమకు అనుసంధానించే క్రమంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ల్యాబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు అవెరా సంస్థ ముందుకు వచ్చిందని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని సౌకర్యాలు, ఇతర వనరులను పరిశీలించుకునేందుకు శుక్రవారం సంస్థ ప్రతినిధి బృందం కళాశాలను సందర్శించిందన్నారు. అవెరా ఇ వెహికల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ సిఇఓ, భారత పరిశ్రమల సమాఖ్య విజయవాడ చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ వెంకట రమణ, ఓఎస్‌డి కార్తికేయతో పాటు సాంకేతిక విద్యాశాఖ సంయుక్త సంచాలకులు వెలగా పద్మారావు, ఎస్‌బిటిఇటి కార్యదర్శి రమణబాబు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో అందుబాటులో ఉన్న పలు భవనాలను పరిశీలించారని నాగరాణి వివరించారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం అవెరా సంస్థతో తగిన ఒప్పందం చేసుకోవటం జరుగుతుందని నాగరాణి స్పష్టం చేసారు.

మునేరు కాజువేపై చెత్త తొలగించిన అధికారులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండలం పెనుగంచి ప్రోలు గ్రామంలో ఉన్న కాజువేపై మున్నేరు నది పరవళ్ళు తొక్కుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉధృతంగా దాదాపు నాలుగు అడుగుల ఎత్తు మేరా ప్రవహించింది.. ఈ ప్రవాహానికి పెద్ద పెద్ద వృక్షాలు, చెత్త కాజువపై పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. శుక్రవారం ఉదయం పెనుగంచిప్రోలు గ్రామానికి విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ సా మినేని ఉదయభాను ఆదేశాలతో పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు తరలివచ్చి మున్నేరు కాజ్ వే పై ఉన్న చెట్లను చెత్తను స్వచ్ఛందంగా తరలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గొర్రెపాటి శ్యామ్ కుమార్, గ్రామ సచివాలయం కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది,, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు, స్థానిక పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రత్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మేకలకాపరిని కాపాడిన ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండలంలోని వెంగనాయకుని పాలెం గ్రామానికి చెందిన చేతుల వెంకటేశ్వర్లు రెండు రోజుల క్రితం మునేరులో మేకలను మేపేందుకు వెళ్లి వరద నీటిలో చిక్కుకున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ దళాలకు సమాచారం ఇచ్చారు. రెండు బృందాలుగా వచ్చిన ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది మునేటికి అవతలి ఒడ్డున చిక్కుకున్న వెంకటేశ్వర్లను అతనితో ఉన్న మేకలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వెంకటేశ్వర్లు మున్నేరులో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య. హుటాహుటిన గ్రామానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలో పాల్గొన్న ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది వెంకటేశ్వరరావును బయటికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంలో తాతయ్య, వెంకటేశ్వరరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, గ్రామ సర్పంచ్ భూమన నరసింహారావు, పార్టీ అధ్యక్షుడు తాళ్ల నరసింహారావు, మాజీ సర్పంచ్ చెన్నుబోయిన నరసింహారావు, శనగ పాడు సర్పంచ్ కీసర సైదులు, పారుపల్లి రాధాకృష్ణ, చెరుకూరి శివరాం పాల్గొన్నారు.

కండ్లకలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషాలలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థా కేంద్రాలన్నింటిలో 2023 జూలై 1 వ తేదీనుంచి దాదాపు 1000 కండ్లకలక కేసులు నిర్ధారించబడి చికిత్స పొందినట్లు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కార్నియా కన్సల్టెంట్ డా మురళీధర్ రామప్ప ఒక ప్రకటనలో తెలిపారు. "ఫోలిక్యులర్ కండ్లకలక అసౌకర్యంగా ఉంటుంది కానీ, దృష్టికి హాని కలిగించదన్నారు. ఇది అన్ని వయసుల వ్యక్తులనూ ప్రభావితం చేయగలదనీ కానీ, చిన్నపిల్లలు, వృద్ధులు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ సమస్య మరింత హాని కలిగించవచ్చునీ వివారించారు.

కర్షక, కార్మిక సదస్సు విజయవంత చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: మోదీ దుష్ట పరిపాల నుండి రైతులను శ్రామికులను కాపాడాలని కోరుతూ ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే రైతు కార్మిక రైతు కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా నాయకులు చుండూరు వెంకట సుబ్బారావు కౌలు రైతు సంఘం కార్యదర్శి చనుమోలు సైదులు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు పాలేటి సతీష్ కోరారు. శుక్రవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సీఐటీయూ నాయకులు గోపాల్ రైతు సంఘం సభ్యులు ఏ శ్రీనివాసరావు, సయ్యద్ ఖాసిం, గోపి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: ఈనెల 31న రెడ్డిగూడెంలో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సెంటు భూమి లేని నిరుపేదలకు లక్షలాది ఎకరాలు భూపంపిణీ చేసి శ్రమజీవుల జీవన స్థితి గతులు మార్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘానికి చెందుతుందని చిలుకూరి తెలిపారు. 31న సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ఈ జిల్లా ప్రథమ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయకులు కామ్రేడ్ తూము కృష్ణయ్య పాల్గొని ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు.

వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: రెండు రోజులుగా ఉగ్రరూపం దాల్చిన మున్నేరు శుక్రవారం కొద్దిగా శాంతించింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా భారీవరద వచ్చింది. దీంతో పెనుగంచిప్రోలు గ్రామంతోపాటు శనగపాడు గ్రామాల్లో సుమారుగా 200 గృహాలు వరద ముంపునకు గురైనవి. వెంటనే స్పందించిన పలు శాఖ అధికారులు అక్కడ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనాలు, వసతి ఏర్పాటు చేశారు.కాగా వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో శుక్రవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పర్యటించి. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఏ ఈ కార్యాలయం వద్ద జేఏసీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగాల ఐకాస విజయవాడ డివిజన్‌లోని విద్యుత్ సంఘ నాయకులు, కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. 22 డిఆర్సి అడిగాము 16 నెలలైనా సమస్యలు పరిష్కరించలేదని, జేఎల్ఎంలు ఏ సెక్టార్లో ఉన్నారో కూడా అర్థం కాని అయోమయ స్థితిలో ఉన్నారని, వారిని క్రమబద్దీకరిం చాలని కోరారు. ఎన్నో ఏళ్లగా ప్రభుత్వానికి సేవలందిస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు కొండలరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): సీపీఐ 60, 61 డివిజన్ కమిటీల తరపున స్థానిక నాయకులు కే రామరాజు, నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావును కలిసి శుక్రవారం అభినందనలు తెలిపారు. విజయవాడ కమ్యూనిస్టు పార్టీ నగర సమితి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి నగర ఉద్యమాన్ని బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేస్తున్నట్టు రామరాజు తెలిపారు.

నాగేశ్వరరావుకు సీపీఐ నేతల నివాళి

విశాలాంధ్ర-ఉయ్యూరు: సీపీఐ(ఎం) సీనియర్ నేత కామ్రేడ్ జంపాన నాగేశ్వరరావు (77) కంకిపాడు మండలంలోని ఉప్పు లూరులో గురువారం రాత్రి మృతి చెందారు. సీపీఐ సీనియర్ నేతలు మేరుగు విజయ్‌కుమార్, పోతురాజు నాగేశ్వరరావు, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

ఈడుపుగల్లులో మహిళ సమాఖ్య నిరసన

విశాలాంధ్ర-ఉయ్యూరు: మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై శుక్రవారం కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లులో రాష్ట్ర మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య అధ్యక్షరాలు మేరుగు బాలకుమారి నిరసనకు దిగారు. మహిళలను పరేడ్ చేసి లైంగికంగా వేధించిన దిగ్భ్రాంతికరమైన, హేయమైన చర్యను ఖండిస్తున్నట్లు బాలకుమారి అన్నారు. సమాఖ్య సభ్యులు కొప్పు సుజాత, చిలకూరి వరలక్ష్మి, బండి జ్యోతి, గోరుముచ్చు ఝాన్సీ, సునీత తో పాటు సీపీఐ సీనియర్ నేత మేరుగు విజయ్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరశింహారావు, గ్రామ కార్యదర్శి బండి వెంకటరత్నం, నేతలు మర్రి ముత్యాలు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

మణిపూర్‌లో మైనారిటీలను రక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి క్రైస్తవ మైనారిటీలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సిస్టర్ జెస్సీబ్యూలా, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ దాసరి గ్లోరీ ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మణిపూర్ మారణ హెూమాన్ని నిరసిస్తూ క్రైస్తవ మహిళల శాంతియుత, సంఘీభావ ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. తక్షణం మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేసి రాష్ట్ర పతి పాలన విధించాలన్నారు. భయాందోళనలో ఉన్న స్థానిక ప్రజలలో శాంతి భద్రతలను పునరుద్ధరించాలన్నారు. సుజాత అల్లు, వై.శశికళ, పి.కస్తూరి పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా మాదిగలకు అవకాశమివ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా పదవి ఈసారి మాదిగలకు కేటాయించాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్ లోని వారి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఎస్సీ కమీషన్ ఛైర్మన్‌గా ఉన్న మారుమూడి విక్టర్ ప్రసాద్ పదవికాలం రానున్న ఆగస్టులో ముగియనుందని తదుపరి ఛైర్మన్‌గా వై.సి.పి ప్రభుత్వం మాదిగలకు కేటాయించాలని కోరారు. పందిటి సుబ్బయ్య మాదిగ,కాకి శ్రీనివాసులు, ఇందుపల్లి మల్లిఖార్జున్, బద్దిపూడి వెంకట్రావు, పి.చిన్నయ్య, తాడిపతి రఘు,తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-వీరులపాడు: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 28 న జరుపుకుంటారు. మండల కేంద్రం వీరులపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి, ఎంపీడీవో అరుంధతి దేవి, ఎంపీటీసీ మందూరి ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ కన్నమాల సురేష్ బాబు తదితరులు పాఠశాల ఆవరణ నందు మొక్కలు నాటారు.

కుట్టుమిషన్‌ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హెచ్ఐవీ బాధిత కుటుంబాలకు జీవనోపాధికి వస్తువులు పంపిణీ చేశారు. నవజీవన్ బాల భవన్ విజయవాడ ఆధ్వర్యంలో శుక్రవారం పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రం లో హెచ్ఐవి బాధిత కుటుంబాలకు జీవనోపాధికి వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలం రత్నకుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ మేనేజర్ గోళ్ళమూడి శేఖర్‌బాబు, సైకాలజీస్ట్ జి.అనూష, కోఆర్డినేటర్స్ యండీ.వసంతకుమారి, బీ.రమేష్, కే.ప్రియాంక, సజ్మా, జాకబ్‌రాజు, బీ.రవి, నెహేమియా, దేవ లక్ష్మీ, శ్రవణ్, వాలంటీర్స్ హైమావతి, రాణి, హెచ్ఐవీ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డీడీవో కోడ్ కేటాయించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డీడీవో కోడ్‌లను కేటాయించాలని ఎన్టీఆర్ జిల్లా ఎస్టీయూ శాఖ అధ్యక్షులు వేముల బిక్షమయ్య కోరారు. జీవో నెంబర్ 117 ప్రకారం విద్యార్థుల సంఖ్య పెరగటం వలన కొత్తగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాలోని 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఇంకా డీడీఓ కోడ్‌లు కేటాయించకపోవడం వలన రెండు నెలల నుండి ఉపాధ్యాయులు జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ జిల్లా పరిషత్ పాఠశాలలన్నింటికీ వెంటనే డి డి ఓ కోడ్ లు కేటాయించాలని ఎన్టీఆర్ జిల్లా డిటిఓకు వినతి పత్రం అందజేశారు. ఆగస్టు 5వ తేదీ నుండి ఏరియల్ బిల్లులు చేసుకోవటానికి అవకాశం ఉన్నందున ఈలోగా క్యాడర్ చేయాలని డిడిఓ కోడ్ లు కేటాయించాలని సంబంధిత అధికారులను కోరారు.

ఆల్కా పాఠశాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఆంధ్ర లయోలా కళాశాల పూర్వ విద్యార్థి (1989-94) బ్యాచుకు చెందిన నీలం సుమంత్ కుమార్ పాఠశాల ఆవరణలో స్థాపించిన ఆల్కా(ఆంధ్ర లయోలా కళాశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్) పాఠశాలకు రూ.1.35లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. స్తుతి అండ్ శాన్వి ఫౌండేషన్ ద్వారా ఈ మొత్తాన్ని స్కూల్ డైరెక్టర్ ఫాదర్ మిల్కియార్‌కి అందజేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాంతియాకుమారి, శ్రీధర్ పాల్గొన్నారు.